# శ్రీనరసింహమెహతా

విష్ణువు సర్వవ్యాపకుడని తెలిసినవారే వైష్ణవులు. వారికి ప్రభువుయందు విశ్వాసముండును. వారు ఈ సృష్టి యంతటిని గౌరవించుచూ సుఖదుఃఖములను లక్ష్యపెట్టక జీవితమును గడుపుదురు. వారి దృష్టిలో వీరు ధనవంతులని, వారు దరిద్రులని భేదభావము లేక మానవులందరూ సమానముగా కనబడుదురు. వారి జీవితము ప్రేమతో పూర్ణమై యుండును. శ్రీనరసింహమెహతా యిట్టి సద్గుణములు కలిగిన వైష్టవుడు.